సిరులెన్ని ఉన్నా...

మధుర

ఏమిటీ ఏంత లోకం ఈలపాట పాడుకుంటూ లోనికడుగు పెట్టిన లక్ష్మణ్‌కి ఇంటి వాతావరణంలో ఏదో మార్పు కొట్టొచ్చినట్టు కన్పించింది. ఇల్లంతా నీట్‌గా సర్దబడి వుంది. ఇంట్లో కాస్తంత హడావిడే కన్పించింది.

'బావా, బావా! ఏం తెచ్చావు?' అని అల్లరిగా అడిగే మరదలు పిల్ల 'ఉమ' జాడ ఎక్కడా లేదు. 'నీకు రోజా ఏవేవో తేవాలంటే నాకొచ్చే జీతం చాలదు- నేను అరిపోతాను. ప్రస్తుతానికిదుంచు...' అంటూ నెత్తిన మొట్టగానే అమ్మయ్య నీవు నవ్వుతున్నావు అది చాలు అంటూ వంటింట్లోకి తుర్రుమని కాఫీ కప్పుతో ప్రత్యక్షమయ్యే ఉమ ఆ రోజు కన్పించక పోవటం ఏదో వెలితిగా అన్పించింది లక్ష్మణ్‌కి.

"హాయ్! టైమ్‌కి వచ్చేసావు.... వాళ్ళు వచ్చే టైమ్ అయ్యింది. త్వరగా స్నానం అదీ కానివ్వు". విజయ హడావుడి పెట్టేస్తూ అంది.

"ఇంతకీ ఎవరే వాళ్ళు?"

"అవన్నీ తర్వాత. అవతల టైమ్...." బాత్‌రూంలోకి తోసి తలుపేసింది విజయ. సవాలక్ష ఆలోచనలతో స్నానం కానిచ్చి సిద్ధంగా వున్న డ్రెస్ వేసుకుని వంట గదిలోకి దారితీశాడు. అక్కడ తల్లి ఏవేవో తయారు చేస్తూ హడావుడి పడుతోంది. ఈ హడావుడి దేనికో అర్థం కాలేదు లక్ష్మణ్‌కి.

"వచ్చావా లక్ష్మణ్! మీ నాన్నగారు ఎప్పుడనగా బజారుకెళ్లారో పళ్ళూ అవీ తీసుకొస్తానని.... ఇంతవరకూ రాలేదు. అవతల వాళ్ళు వచ్చే టైమ్ కూడా అయ్యింది". నుదుట పట్టిన చెమట తుడుచుకుంటూ అంది శ్రీలక్ష్మి

"అమ్మా! ఇంతకీ నా మొహాన్న కాస్త కాఫీ నీళ్ళు పోసేదేమన్నా ఉందా? ఈ మహాతల్లి ఉమాదేవి ఎక్కడికి దయచేసింది?!" విసుగ్గాఅన్నాడు లక్ష్మణ్.

"ఏమే విజ్జీ! అన్నయ్యకి కాస్త కాఫీ ఇవ్వకూడదు?" విసుక్కుంది శ్రీలక్ష్మి.

"అమ్మా! అన్నయ్యా వదినా మనింటికి వస్తున్నట్లుగా కబురు పంపారా ఏమిటి?"

"ఇంకా చాలామందే వస్తున్నారు. నువ్వు ఎక్కడికీ పోకు. మీ నాన్నగారు వచ్చినట్లున్నారుండు..." బయటకు దారితీసింది శ్రీలక్ష్మి.

"ఉమ కన్పించదేం!?" కాఫీ సిప్ చేస్తూ విజయనడిగాడు లక్ష్మణ్.

"నేను కాలేజీ నుండి వచ్చేసరికే ఉమ కన్పించలేదు. అమ్మనడిగితే బైట జేరింది. శుభకార్యం గదా అందుకని పక్కింట్లో కూర్చోమన్నాను" అంది

"ఇంతలో కారు చప్పుడు విని వాళ్ళంతా వచ్చేసినట్లున్నారు. పద పద విజయ హడావుడి పడిపోతూ ముందు హాల్లోకి పరిగెత్తింది.

"విజయకి పెళ్ళిచూపులు కాబోలు అనుకుంటూ. ." ముందుకి దారితీశాడు లక్ష్మణ్.

★ ★ ★ ★ ★

ఆ ఇంటి యజమాని గోపాలం. ఆయన భార్య శ్రీలక్ష్మి. ముచ్చటయిన ముగ్గురు పిల్లలు గల మధ్యతరగతి కుటుంబం. పెద్దబ్బాయి రఘు ఇంజనీరింగ్ చదువుతుండగానే మంచి సంబంధం వచ్చింది. అమ్మాయి 'అంజలి' అందగత్తె గాకున్నా ఆస్తిపాస్తులు, ఆడంబరాలు పుష్కళంగా వున్నాయి. పైగా అబ్బాయికి ఫారిన్ ఛాన్స్. అబ్బాయి భవిష్యత్ దృష్ట్యా రఘుకి వీళ్ళు వాళ్ళకి అప్పగించేశారు. పెళ్ళవగానే ఫారిన్ వెళ్ళిపోయారు రఘు, అంజలి.

ఇక రెండవవాడు లక్ష్మణ్ బ్యాంకులో క్యాషియర్‌గా జాబ్ చేస్తున్నాడు. ఒక్కగానొక్క కూతురు విజయ బంగారు బొమ్మ బి. యస్ సి సెకెండియర్ చదువుతోంది గోపాలం గవర్నమెంట్ వుద్యోగం చేసి ఈ మధ్యే రిటైర్ అయ్యారు

అయినా ఆయన ఖాళీగా కూర్చోకుండా ఏదో ఒక పని చేస్తూనే వుంటారు.

ఇంక ఉమ గోపాలం చెల్లెలు కూతురు. తల్లి చనిపోగానే అంధ్ర దేశాలంట పోతే మేనమామ పంచన చేరింది. సకల సుగుణాలరాశి, వినయ విధేయతలు ఆ అమ్మాయికి పెట్టని ఆభరణాలు ఉమని ఆ ఇంట్లో అందరూ ప్రేమిస్తారు. ఉమ ఆ ఇంటి క్షేమాన్ని నిద్రలో కూడా కోరుకుంటుంది.

ఇక ప్రస్తుతంలోకి వద్దామా!

* * * * *

"ఏమే విన్నీ! చదువు బాగా సాగుతోందా? ని చదువు పూర్తయితే నిన్ను కూడా అమెరికా తీసుకెళ్ళిపోదాం అని మీ వదిన అంటోంది. కదూ అంజూ!" అన్నాడు రఘు. అంజలి నవ్వి అత్తగార్ని ఆరోగ్య కుశల ప్రశ్నలూ అడిగింది. ఆ తర్వాత-

"వీరు మా చిన్నాన్నగారు కలకత్తాలో వుంటున్నారు. పెద్ద బిజినెస్ మాగ్నెట్. ఈవిడ మా పిన్ని రత్న. వాళ్ళ ఏకైక పుత్రికామణి 'సుప్రియ' బి. యస్. సి. చదువుతోంది" అని పరిచయం చేసింది అంజలి.

"మా అత్తగారు, మావగారు. ఈయన మా మరిది లక్ష్మణ్. బ్యాంక్‌లో జాబ్. మా ఆడబడుచు విజయ- డిగ్రీ సెకెండియర్ చదువుతోంది" పరిచయ కార్యక్రమాలయ్యాయి.

"అమ్మాయి లక్షణంగా వుంది"

సిరులెన్ని ఉన్నా...

ఆప్యాయంగా అంది శ్రీలక్ష్మి.

విజయ అన్నగారి వైపు చూసి కన్ను గీటింది. సుప్రియ అందరి ప్రణాళిక ప్రకారం లక్ష్మణ్ పక్కనే కుర్చీలో కూర్చుంది.

"అమ్మాయి డాక్టర్ చదవాలని పట్టుబడుతోంది. ఒక్కతే అమ్మాయి. ఎక్కడికీ పంపలేము. మా అమ్మాయి ఎప్పుడూ మా కళ్ళ ముందే వుండాలని వాళ్ళ డాడీ కోరిక. అందుకే మంచి కుర్రాడి కోసం అన్వేషణ, అదృష్టంకొద్దీ అంజలి ఇండియా రావడంతో మీ రెండవ అబ్బాయి పెళ్ళికున్నాడని, మంచి కుర్రాడని- సుప్రియ అబ్బాయి ఫోటో చూసి ఇష్టపడింది. చూశారా ఇద్దరూ ఎంత ముచ్చటగా వున్నారో...." అంది రత్నావళి

"అవునవును. ఈడూ జోడూ బాగానే కలిసింది" అంది శ్రీలక్ష్మి సంబరంగా.

"మా ఆస్తిపాస్తులన్నీ పెళ్ళినాడే అమ్మాయికి చెందేలా రాసేస్తాం. మీ అబ్బాయి పై చదువులు చదవాలంటే చదవచ్చు. లేదా వాళ్ళ మామగారితో బిజినెస్ చెయ్యవచ్చు అన్నీ నచ్చితే ముహూర్తాలు పెట్టేసుకుందాం. ఎక్కువ టైమ్.. అలస్యం అమృతం విషం అన్నారు పెద్దలు." రత్నావళి చెప్పిందంతా నాదస్వరం విన్న

నాగుపాములా శ్రద్ధగా వింది శ్రీలక్ష్మి.

అంజలి మామగారితో అంది....

"ఎంత లేదన్నా మన లక్ష్మణ్ రెండు కోట్ల రూపాయల ఆస్తికి వారసుడు. మంచి వరుడు కావాలన్నదే వాళ్ళ కోరిక. మన లక్ష్మణ్ అదృష్టవంతుడు. సుప్రియ చాలా కుదురయిన పిల్ల"

గోపాలం కళ్ళు సంతోషంతో మెరుస్తున్నాయి. తను ఎంత అదృష్టవంతుడు. కొడుకులిద్దరూ కోటీశ్వరులు. ఏ తండ్రికి మాత్రం కొడుకుల వున్నతిని చూస్తే సంతోషం కాదూ. విజయకి కూడా మంచి సంబంధం చూసి రెండు పెళ్ళిళ్ళూ ఒక్కసారే చేసేయాలి... ఉమ... ఉమ గుర్తుకు రాగానే గోపాలం మనస్సు కలుక్కుమంది... ముఖం వెల వెలబోయింది ఒక్క క్షణం. అంతలోనే సర్దుకున్నాడు. తల్లీ తండ్రీ లేని పిల్ల. మంచి సంబంధం చూసి పెళ్ళి చేయాలి.

"లక్కీ ఫెలో!" ఆప్యాయంగా తమ్ముడి భుజం తట్టాడు రఘు.

టిఫిన్స్ కార్యక్రమం పూర్తయ్యింది. లక్ష్మణ్ ఏదో జోక్ చెబుతూంటే పడి పడీ నవ్వుతోంది సుప్రియ. విజయ వాళ్ళిద్దర్నీ గమనిస్తోంది. ఇందరి సంతోషంలో పాలుపంచుకోలేని వ్యక్తి మౌనంగా కిటికీ రెక్కలగుండా చూస్తోంది నిస్పృహగా.

"నిశ్చయతాంబూలాలు ఫలానా రోజు అనుకుంటే ఆ రోజు అన్నయ్య గారింట్లో ఏర్పాటు చేస్తాము. ఒక్క అమ్మాయి- అన్నీ ఘనంగా జరగాలి" అర్భాటంగా అన్నాడు కాబోయే వియ్యంకుడు.

"ఏంరా లక్ష్మణ్! నీకు ఎప్పుడు వీలవుతుంది రెండు రోజులు కలసివస్తే బాగుంటుంది". అడిగారు గోపాలం.

"నాన్నా! పెళ్ళవ్వగానే నేను మా మామగారి వెంట కలకత్తాయో, దుబాయో వెళ్ళిపోవాలి కదూ?" అడిగాడు లక్ష్మణ్.

"నీ భార్య ఎక్కడుంటే అక్కడకు వెళతావు". నవ్వుతూ అన్నారు గోపాలం.

"అంటే మిమ్మల్నందర్నీ వదిలి వీళ్ళతో వెళ్ళిపోవాలా?"



దీపికకు రాజేష్ సిఫార్సు

గతంలో సూపర్ స్టార్‌గా నిలిచిన రాజేష్‌ఖన్నా-డింపుల్ కపాడియా (విడాకులివ్వలేదట!), టీనామునీమ్, అంజు మహేంద్రులతో సంబంధాలు పెట్టుకున్నాడు. ఇప్పుడు టి.వి. సీత దీపికతో సంబంధాలు పెంచుకుంటున్నాడట. అంతేకాదు...ఎవరైనా నిర్మాతలు తనను బుక్ చేసుకునేందుకు వస్తే దీపికను రికమండ్ చేస్తున్నాడు. కాని నిర్మాతలు వీళ్ళిద్దరిని బుక్ చేయటానికి సాహసించలేకపోతున్నారు మరి దీపికతో వున్న 'సంబంధం' ఎలాంటిదో!? ప్చ్...!

"ఏంటి లక్ష్మణ్! చిన్న పిల్లాడిలా" మందలింపుగా అంది తల్లి.

"క్షమించండి. నేను వాళ్ళ పెంపుడు కుక్కలా వెంట వెళ్ళలేను నాన్నగారూ".

"అన్నయ్య అమెరికా వెళ్ళాడు. అయితే మాత్రం ప్రతి ఏడాదీ వచ్చి మనల్ని చూట్టంలా మీ సుఖాన్నేరా మేము కోరుకునేది". నచ్చ చెపుతూ అంది శ్రీలక్ష్మి.

"బిడ్డల సుఖాన్ని కోరుకోవటం ఇలాగా. వాళ్ళని దూరంగా విసరి వేయడం. ఎవరో ముక్కూ మొహం తెలీని వాళ్ళు ముచ్చటపడితే ఇచ్చేయటం. నో.."

"ఏరా! ఏం మాట్లాడుతున్నావో తెలిసే మాట్లాడుతున్నావా!" కోపంగా అరిచాడు గోపాలం. తండ్రిని శాంతపరుస్తూ అన్నాడు రఘు.

"లక్ష్మణ్! నీ భవిష్యత్ బాగుండాలని అమ్మా నాన్నగారి కోరిక. నీవు వాళ్ళని బాధ పెట్టడం భావ్యం కాదు ఇంకా టైమ్ వుంది. బాగా ఆలోచించు. ఎన్ని ఏళ్ళు కష్టపడితే మాత్రం కారు కొనగలవా! ఎంత సంపాదిస్తే మాత్రం కోట్లకి అధిపతివి కాగలవా? బాగా ఆలోచించు. బంగారంలాంటి ఛాన్సు...."

"అన్నయ్యా! మీ అందర్నీ బాధ పెడితే నన్ను క్షమించండి. తండ్రి మాట జవదాటలేని శ్రీరామచంద్రుడు -మా అన్నయ్య అయినా ఆయన అడుగు జాడల్లో నడిచిన లక్ష్మణుడిని కాను నేను. నేను ఎవ్వరికీ బానిసను కాలేను..." చేతులు జోడించాడు లక్ష్మణ్

"అంటే నేను బానిసగా బ్రతుకుతున్నానా! అదేగా నీ అభిప్రాయం..."

"అన్నయ్యా ఒక్కసారి ఆలోచించు నీకే అర్థమవుతుంది. పెళ్ళి కాగానే వదిన వెంట ఆడపిల్లలా వెళ్ళిపోయావు. అమెరికా అనగానే వదిన వెంట కుక్క పిల్లలా వెళ్ళిపోయావు రెండేళ్ళకోసారి వస్తావు. . ఎయిర్‌పోర్ట్‌లో దిగంగానే మావగారి కారు రెడీగా వుంటుంది. ముందుగా 'అమ్మా, నాన్న, తమ్ముడు, చెల్లినీ' చూడాలని నీ మనస్సు ఆక్రోశిస్తుంది. కానీ నీ భార్యతో అనలేవు ఆమె వెంట వెళ్ళి వారం రోజులు పోయాక నీవు తెచ్చిన ఖరీదైన ఫారిన్ వస్తువుల్లో ఎవరి క్కావలసినవి వాళ్ళు ఏరేసుకున్నాక, వాళ్ళకి పనికిరానివి మూట కట్టుకుని 'వదిన' ఊ- అంటే అపుడు నీ ఇంటికి సారీ! మా ఇంటికి వస్తావు. రాంగానే 'అమ్మా! అని అమ్మ చేతిని పట్టుకున్నపుడు నీ కళ్ళలో రాలటానికి సిద్ధమై రాలలేని నీ కన్నీళ్ళని చూస్తే నాకర్థమవుతోందన్నయ్యా! నీవు ఎంత సుఖాన్ని, ఎంత ప్రేమనీ పోగొట్టుకొన్నావో.."

"అన్నయ్యా! కోట్లు అప్పనంగా వస్తున్నాయని, ఈ ప్రేమలూ, **ఆప్యాయతలు** నేను వదులుకోలేను **అన్నయ్యా!" లక్ష్మణ్ గొంతులో స్థిరత్వం.**

"లక్ష్మణ్! మీ అన్నయ్య ఏదో పెద్ద త్యాగం చేసేసినట్లు... **ఎంతో నష్టపోయినట్లు చెబుతావేం. అయినా పాతాళంలో** వున్న **వాళ్ళకి అందలం** ఎక్కించటం **మాదే** తప్పు. అమ్మా, నాన్నా అంటూ కూర్చుంటే **మీ అన్నయ్య లైఫ్ ఎలా వుండేదో తెలుసా!** అయినా అవన్నీ ఎందుగ్గానీ నీ సంగతి చెప్పు" అంది అంజలి

"వదినా! అన్నయ్య ఏం పోగొట్టుకున్నాడో అన్నయ్యకి తెలుసు. వదినా! మీ అమ్మలాగే మా అమ్మా నవమాసాలు మోసి కన్నది. ఎంత అల్లరి చేసినా ముద్దుగా భావించి మురిసిపోయింది. స్కూల్‌కి వెళ్ళనని మారాం చేస్తే మా నాన్న ఎత్తుకుని స్కూల్లో దించి మాస్టారితో మా వాడ్ని కొట్టకండి అని చెప్పేవారు. మేము ఆలస్యంగా ఇంటికొస్తే ఎంత హడావుడి మా ఇంట్లో ముగ్గుర్నీ దగ్గరకు తీసుకుని కన్నీళ్ళు పెట్టుకునేవారు మా కోసం, మా భవిష్యత్ బాగుండాలన్న తపనతో రెక్కలు ముక్కలు చేసుకుని పార్ట్ టైమ్ జాబ్ కూడా చేసేవారు మా నాన్న మిమ్మల్ని వదలి నిముషం కూడా వుండలేని నాన్నగారు అన్నయ్యను మీకు ఇచ్చేసారు. వాడి సుఖం కోరి. రెండోసారి కూడా ఎందుకంటే మా సుఖం కోసమట ఇదేం న్యాయం. మీరంతా చెప్పండి? " ఆవేశంగా మాట్లాడుతున్న లక్ష్మణ్ మాటల్ని అందరూ తెల్ల మొహాలేసుకొని చూస్తున్నారు.

'విడ్డీ! ఉమని తీసుకురా!" విజయతో అన్నాడు లక్ష్మణ్

రానని మొరాయిస్తున్న ఉమని లాక్కు వచ్చింది విజయ

రచయిత్రి జవాబులు

కె. మాధవరావు, కాకినాడ, ఎల్ నారాయణ– కోదాడ, రామకృష్ణశాస్త్రి– నాగపూర్

ప్ర: ఇది స్త్రీ రచయితలు అటెంప్ట్ చేసే సబ్జక్టు కాదేమో!

జ. విషయ పరిజ్ఞానానికి ఆడమగ తేడా లేదు

టి. ప్రమీల, శ్రీలక్ష్మి– గుంటూరు

భట్టిప్రోలు సూర్యనారాయణమూర్తి– గుడివాడ

ప్ర. విదేశీ శక్తులు శ్రీలంకలో చేరితే మనకేం నష్టం?

జ. మనకు చాలా నష్టం ఎలా అంటే– మన ఇంటిపక్క ఇల్లు తగలబడుతోంది వాళ్ళిల్లేకదా అని మనం వూరుకుంటున్నాము! చొరవ తీసుకొని ఆ మంట లార్పటానికి అన్ని విధాలా ప్రయత్నిస్తాం ఎందుకంటే ఆ మంటలు మనింటి మీదిక్కూడా వ్యాపించక మానవు అందుకని ఒక పొరుగింటి విషయంలోనే మనం ఇంత ఆదుర్దా జాగ్రత్తలు తీసుకుంటున్నప్పుడు– ఓ దేశం విషయంలో ఇంకెంత జాగరూకత అవసరం? సరైన సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం వలన ఉత్తరోత్తరా మనకు రక్షణ ఖర్చు తగ్గడమేగాక– శ్రీలంక నుండి శత్రు బాధలుండవు.

ఎస్. శ్రీనివాసమూర్తి– జీడిమెట్ల

ప్ర: ఒక నవల వ్రాయడానికి (సాగర మథనం లాంటి) విషయ పరిజ్ఞత, అవగాహన అవసరం అంటారా?

జ. సమకాలీన జీవితాన్ని గురించో, సమాజం గురించో పాఠకులకి తెలియ చెప్పడం ఎంత అవసరమో తమపై ప్రభావం ఉండగల రాజకీయ సమస్య గురించో, భౌగోళిక సమస్య గురించో, పాఠకుడికి ఒక స్పష్టమైన అవగాహన ఇస్తే, కాలక్షేపంతో పాటు, కొంత విజ్ఞానం కూడా అందజేసినట్టుంటుంది. ఇది నవలా రచయిత బాధ్యతై ఉండాలని నా ఉద్దేశం. ○

సిరులెన్ని ఉన్నా...

"సుప్రియా! ఉమ మా మరదలు పిల్ల మీకు కోట్లు, కార్లు, భవంతులు చాలా చాలా వున్నాయి కానీ దీనికి కనీసం తల దాచుకోను ఇంత నీడ కూడా లేదు మేము పొమ్మంటే పోదు. మెడపట్టి గెంటినా మళ్ళీ వచ్చి ఇక్కడే తల దాచుకుంటుంది అంత ప్రేమ మేమంటే. అన్నీ వున్న నీకు వరుడు దొరకడం కష్టం కాదు కానీ నన్నే ప్రేమించినపుడు నా స్వార్థం కోసం నేను పారిపోతే ఈ అభాగ్యురాలు జీవితం మీద విరక్తితో ఆత్మహత్య చేసుకుంటుంది నా తల్లిదండ్రులనూ, నా బంగారు చెల్లి అనురాగాన్నీ, ఈ పిచ్చిదాని ఆరాధననూ వదులుకొని నేను మీ వెంట రాలేను. నన్ను క్షమించండి. మీ మనస్సు నొప్పిస్తే సారీ!"

అందరూ లేచి నిల్చున్నారు అంజలి మొహం అవమానంతో ఎర్రబడింది.

"ఎంత ఎదిగిపోయావురా! ఆల్ ది బెస్ట్... వెళ్లేలోగా మళ్ళీ కలుస్తాను. ఎందుకంటే నేను భార్యకి అమ్ముడయి పోయానుగా.." లక్ష్మణ్‌కి మాత్రమే వినిపించేలా అని, రుసరుసలాడుతున్న భార్యని అనుసరించాడు రఘు.

తమ మాట కాదన్నందుకు విచారించాలో, తమ మీద కొడుక్కున్న ప్రేమకు పొంగిపోవాలో అర్థం గాని పరిస్థితిలో అతిథుల్ని సాగనంపటానికి బయటికి నడిచారు గోపాలం దంపతులు

"అన్నయ్యా! నీవు కూడా దూరం అయిపోతావేమోనని భయం వేసింది. అంతా ఉమాదేవిగారి దయ వస్తానుండండి". బయటికి దారితీసింది సంతోషంగా విజయ

'ఉమా! .'

"ఊ "

"బావా, బావా! ఏం తెచ్చావు? అని నీవు అడక్కపోతే ఈ వేళ నాకు పిచ్చెత్తినట్టుంది తెలుసా!" కొంటె నవ్వుతో అన్నాడు లక్ష్మణ్

"ఇంక అడగనుగా కొండంత ప్రేమని మూట కట్టుకుని నాకోసం దాచావు ఇంకేం కావాలి నాకు" . ఉమ కళ్లలో మెరుస్తున్న కన్నీళ్లు క్రిందికి జారుతుండగా వాటిని మధ్యలోనే లక్ష్మణ్ పెదవులు ఆపు చేసాయి

"ఏయ్ పిచ్చీ! నీవు ఈ ఇంటి మహారాణివి. మమ్మల్ని జాగ్రత్తగా కాపాడుకోగల చల్లని తల్లివి. మా ఇంటి మహాలక్ష్మివి గోపాలంగారి చిన్న కోడలివి.. మరి నీ కళ్ళల్లో కన్నీళ్లు కాదు వుండాల్సింది కాంతిపుంజాలు. కరుణా కటాక్షాలు " తల నిమురుతూ అంటున్న లక్ష్మణ్ కళ్లలోకి ఆరాధనగా, పరమశివుణ్ని మెప్పించి తన వాణ్ని చేసుకొన్న పార్వతిలా చూసింది ఉమాదేవి ○